2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?
A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?
A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^o$
Magnitude of resultant
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\ cos\theta}$
R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\ cos60}$
R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis
A) $\bar{A} = i + j$
If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX} = 1$ $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?
A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$
$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

6) Can vector of magnitude zero have non zero components?
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?
A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQcos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24cos90^0}$

R = $\sqrt{625}$
R = 25 units

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి : సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ చోక్లా తండాలో ఎమ్మెల్సీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించనున్న ఎస్టీ కమ్యూనిటీహాల్ భవనంతోపాటు, వాసాలమర్రిలో రూ. 5 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీహాల్ భవన నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్సీ కృష్ణారెడ్డితో కలిసి ప్రభుత్వవిప్ సునీతామహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వవిప్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను విస్మరించి వారిని ఓటు బ్యాంకుగానె చూసిందన్నారు. టీఆర్‌ఎస్ ఏర్పడిన అనంతరం గిరిజన తండాల అభివృద్ధితో పాటు 500 జనాభా పెరిగిన తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తున్నదన్నారు. చోక్లా తండాతో పాటు వాసాలబమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని దయ్యంబండ తండాను ప్రజలు అంగీకరిస్తే రెండింటిని గ్రామ పంచాయతీగా మారుస్తామన్నారు. వాసాలమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంశెట్టిపల్లికి రూ. 5 లక్షలతో సీసీ రోడ్లనుమంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులకు కంటి మీద కునుకు లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఇబ్బందులను గుర్తించి 24 గంటల విద్యుత్‌తో పాటు రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామెనని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే అందకారంలో కూరుకుపోతుందన్న సీమాంధ్ర పాలకుల దిమ్మతిరిగే రీతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించి గుర్తించారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, వైస్ ఎంపీపీ పలుగుల ఉమారాణీనవీన్ కుమార్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమిరిశెట్టి నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాంసాని సత్యనారాయణ, కో-ఆప్షన్ ఎండి.యాకూబ్, సర్పంచ్‌లు అనిత, అరుణ, పాంగల కిష్టయ్య, ఎంపీటీసీలు తలారి శ్రీను, భానోత్ అరుణాభాస్కర్, కె.రఘురాములు, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, పడాల చంద్రం, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి నాయకులు జక్కుల వెంకటేశం, జహంగీర్, శ్రీశైలం, గజం అనిల్, కోట విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వాసాలమర్రిలో కమ్యూనిటీహాల్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు

మోటకొండూర్ : మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని 'షీ టీమ్' భువనగిరి డివిజన్ ఇన్‌చార్జి, ఏఎస్సై కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు 'షీటీమ్'పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'షీటీమ్' విద్యార్థినులకు అండగా ఉంటుందన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి కాల్స్ వచ్చినా, మరెవరైన ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు డయాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం 'షీటీమ్' ఉపయోగాలు, విద్యార్థినులకు ఎదురవుతున్న సమస్యల గురించి వివరించారు. విద్యార్థులు తమ దృష్టిని చదువుపైన ఉంచి ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు. కార్యక్రమంలో పీసీ అనిల్, రవీందర్, ఎస్‌జీ కరుణాకర్, డబ్ల్యూ ఎస్‌జీ రమాదేవి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బొగ బాల సుబ్రమణ్యం, గంధమల్ల విశ్వరూపం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పూర్ణచందర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ జిల్లా ఇన్‌చార్జి కృష్ణయ్య

ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దుతాం

మోటకొండూర్ : వర్టూరు లో 100 శాతం మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ సూదగాని సత్తమ్మ అన్నారు. శుక్రవారం గ్రామంలోని స్వచ్ఛ భారత్ పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 65 మరుగుదొడ్లలో గతంలో 40 నిర్మించగా తాజాగా మరో 20 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మరో 5 మరుగుదొడ్ల పనులు త్వరలో పూర్తి చేసి స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. పరిశీలించిన వారిలో టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు సూదగాని రాందాస్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న సర్పంచ్ సూదగాని సత్తమ్మ

నేడు ఆలేరుకు

ప్రభుత్వవిప్, ఎంపీ రాక

ఆలేరు రూరల్ : ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్, రాచకొండ కమీషనర్ మహేశ్ భగవత్ శనివారం ఆలేరు మండలకేంద్రానికి రానున్నారని ఆలేరు ఎస్సై నర్సింహులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 11 గంటలకు స్థానిక రక్షక భట నిలయంలో సీసీ కెమెరాలను వారు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట టౌన్ : సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను మండలంలోని రామాజీపేటకు చెందిన నర్సింహులు రూ. 1లక్ష 20 వేలు గుండు అనసూర్యకు రూ. 20 వేల చెక్కులను శుక్రవారం టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి యాదగిరిగుట్ట పట్టణంలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సబ్బండ వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు దావూద్, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

జై గౌడ జిల్లా ఉపాధ్యక్షుడిగా రమేశ్



రాజాపేట : జై గౌడ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడిగా నెమిలకు చెందిన వరణ్ రమేశ్‌ను శుక్రవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రామరావు ఉత్తర్వులు అందజేశారు. మండలాధ్యక్షుడిగా బత్తిని సూధకర్, మండల యువజన అధ్యక్షుడిగా అంజయ్యగౌడ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బస్టాండ్ వద్ద మౌలిక వసతులు కల్పించాలి

మోటకొండూర్ : నూతనంగా ఏరాటైన మోటకొండూర్ మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద మౌలిక వసతులు కల్పించాలని టీఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వవిప్ సునీతామహేందర్‌రెడ్డిని కోరారు. శుక్రవారం యాదగిరిగుట్టలోని వారి నివాసంలో టీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, టీఆర్‌ఎస్వీ నాయకులు ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన మండలానికి ఇతర గ్రామాల నుంచి ప్రజలు వస్తున్నారని, వారికి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు లేకపోవడం, తదితర కారణాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై స్పందించి ప్రభుత్వవిప్ మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందులు పడకుండా వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే పంచాయతీ ఏఈ తో మాట్లాడి మరుగు దొడ్ల నిర్మాణం, నీటి వసతులకు కావాలసిన నిధులపై అంచనా వేయాలని ఆదేశాలు ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు జివిలికపల్లి వెంకటేశ్, టీఆర్‌ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బొలగాని మోహన్, మండల విద్యార్థి విభాగం నాయకులు బుగ్గ పవన్, మల్ల లోకేశ్, భూమండ్ల సాయిలు, రేగు రాజేశ్, బొలగాని మణి, సింగిరెడ్డి నవీన్‌రెడ్డి, నల్ల ప్రశాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ఆలేరు రూరల్ : గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులను మార్చి నాటికి వందశాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆలేరు, రాజపేట మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, కారోబార్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పంచాయతీ రికార్డులను పారదర్శకంగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. వసూలు చేసిన పన్నులను వెంను వెంటనే ఎస్టీవోలో జమచేయాలన్నారు. అదే విధంగాఓటర్ నమోదు కార్యక్రమాన్ని కూడా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్, ఈవోపీఆర్డీలు వీరస్వామి, యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు జామ్లా నాయక్, తిరుపతిరెడ్డి, గణగాని శశికాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో భిక్షం

ఆలేరు తహసీల్దార్‌కు సన్మానం

ఆలేరు రూరల్ : తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన స్థానిక తహసీల్దార్‌ను మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన సర్పంచ్ తీరుపల్లి సబిత, ఎంపీటీసీ బైరపాక ఆనంద్ కుమార్ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారిగా ప్రజల మన్ననలను చూరగొన్నారని కొనియాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన, మండల నాయకులు తీరుపల్లి బాపురెడ్డి, బైరపాక సంపూర్ణ, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, కోటగిరి ఆంజనేయులు, ఆలేటి శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ని సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట



చెక్కు అందజేస్తున్న టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రావ్

ఆలేరు రూరల్ : పేదల ఆరోగ్యానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావ్ అన్నారు. శుక్రవారం ఆలేరులో శివలాల్ తండాకు చెందిన కేతావత్ పాండునాయక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 9 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు కోటగిరి ఆంజనేయులు, ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు కేతావత్ జయరాం నాయక్, ముస్తాఫా, గంపల విజయ్, దూడం మధు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు

మోత్కూరు : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తున్నదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండగడప గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వారు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి సామేలు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు వివక్షతో ప్రజల సమస్యలను, అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. కుల, మతాలకతీతంగా కుల వృత్తిదారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. గొల్ల,కురుమల సంక్షేమం కోసం 75శాతం సబ్సిడిపై గొర్రెలను పంపిణీ చేసిన ప్రభుత్వం ఇటీవల రూ.10 కోట్లు మంజూరు చేసి 10 ఎకరాల స్థలం కేటాయించి పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో మూడెళ్ల పాలనలో ప్రజల, రైతుల మౌళిక వసతులను సమకూర్చి పని చేస్తుందన్నారు. రాబోవు కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వనికి ప్రజలు అండగా ఉండి తుంగతుర్తినియోజకవర్గంలో టీఆర్ఎస్ గెలుపుకు ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బోడ సోమనర్సయ్య,సోమయ్య, సర్వయ్య, కడెం ఎల్లయ్య, పోతరాజు మల్లయ్య, యాదమ్మ, బోడలక్ష్మి, బోనాల యాదమ్మ,తో పాటు పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వాల ప్రకాశ్‌రాయుడు,శాగంటి యాదగిరి, నల్లగొండ టెలికం అడ్వయిజరీ బోర్డు సభ్యులు సిహెచ్ సత్యంగౌడ్,మండల నాయకులు మెరుగు యాదగిరిగౌడ్, కూరెళ్ల ఉప్పలయ్య, చుక్క యాదగిరి, కూరాకుల యాదగిరి, గజ్జెల్లి వినోద్, మహేశ్, మందుల కృష్ణ, మురళి పాల్గొన్నారు.



కొండగడపలో టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి
పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు

నిరంతర విద్యుత్ సరఫరాపై కాకిగోల చేస్తే ప్రజలు సహించరు



తమ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయానికి సరఫరా చేస్తున్న 24గంటల విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులు కాకిగోల చేస్తే ప్రజలు సహించరని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం తక్కువ కాలంలో రైతులకు వ్యవసాయానికి విద్యుత్‌ను నిరంతరం పాటు సరఫరా చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలో సీఎం కేసీఆర్ రైతులకు తొమ్మిదిగంటల పాటు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను ఇచ్చిన ఘనత దక్కిందన్నారు. జనవరి ఒకటో తేది నుంచి అమలు చేస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాతో రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు మన రాష్ట్రంలో అందిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రాజకీయ రాద్దాంతం చేయకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలోని బునాదిగానికాల్వ, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల ఆధునికరణ కోసం ప్రభుత్వం రూ.284 కోట్లను మంజూరు చేసి పనులను చేపట్టినట్లు తెలిపారు. కాల్వల నిర్మాణంతో భూములను కోల్పోయిన రైతులకు పరిహారం పూర్తి స్థాయిలో అందించే విధంగా తాను కృషి చేయనున్నట్లు తెలిపారు. బునాదిగాని కాల్వ నిర్మాణంతో మోత్కూరు, అడ్డగూడూరు, అత్మకూరు(ఎం) మండలాల ప్రజల, రైతులకు ఎంతో ప్రయోజనం జరగనున్నదని కాల్వ పనులను ఎవ్వరు అడ్డుకోవద్దన్నారు. రైతులు అగ్రిమెంట్ చేసుకున్న మేరకు వారికి పరిహారం ఇప్పించే విధంగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరిష్‌రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించనున్నట్లుతెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కల్వల ప్రకాశ్‌రాయుడు, మెరుగు యాదగిరి, మందుల కృష్ణ, సత్యంగౌడ్, కూరెళ్ల ఉప్పలయ్య, అవిశెట్టి రామచంద్రు,శాగంటి యాదగిరి, చుక్క యాదగిరి, కూరాకుల యాదగిరి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీకి రెడీ

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ : నమస్తే తెలంగాణ దినపత్రిక, పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ముస్తాబైంది. ఇప్పటికే ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు అనేక మంది ఔత్సాహికులు పేర్లు నమోదు చేసుకున్నారు. నేరుగా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే మహిళలకు సైతం ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.45 గంటలకు పోటీల్లో పాల్గొనే మహిళలు రావాల్సి ఉంటుంది. 10 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ముగ్గుల పోటీలను ప్రారంభిస్తారు. మహిళలకు ముగ్గులు వేసేందుకు 90 నిమిషాల సమయం ఇస్తారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.3వేలు, మూడో బహుమతిగా రూ.2వేలు, 10 కన్సోలేషన్ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఔత్సాహికులకు బహుమతులు అందజేయనున్నారు. ముగింపు, బహుమతి ప్రధాన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిలు హాజరుకానున్నారు. ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పచ్చలకట్ట సోమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణపనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే వీరేశం



మల్లం మల్లయ్య

రామన్నపేట: సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ప్రారంభించనున్నారు. తుమ్మలగూడెం గ్రామంలో పలు విధుల్లో ఎమ్మెల్యే నిధుల నుంచి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లం మల్లయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

గంజాయి పట్టివేత

చౌటుప్పల్ రూరల్ : అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రాత్రి మండలపరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. వివరాలోకి వెళ్లితే.. నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన మందుల శ్రీనివాస్(27), పామనగుండ్ల గ్రామానికి చెందిన బండారు సాయికుమార్(22) రెండు ద్విచక్రవాహనాలపై నార్కెట్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు వేర్వేరుగా గంజాయిని తరలిస్తున్నారు. ఈక్రమంలో పోలీసుల తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 5 కేజీల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.70వేలు ఉన్నట్లు సమాచారం. సీఐ నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న
ఎంపీడీవో సరస్వతి, నాయకులు

సంస్థాన్‌నారాయణపురం: రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ వారు రూపొందించిన నూతన ఆంగ్లసంవత్సర కాలెండర్, డైరీని శుక్రవారం ఎంపీడీవో సరస్వతి ఆవిష్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బాక భాస్కర్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి రమేశ్, జిల్లా కౌన్సిలర్ చిట్టంపల్లి నర్సింహ, మండలాధ్యక్షుడు మోహన్‌రావు, సభ్యులు గణేశం, లింగయ్య, సునీత, పంచాయతీ సెక్రెటరీ లింగస్వామి పాల్గొన్నారు.

లక్ష్మీ అమ్మవారికి ఊంజల్ సేవ

శ్రీవారిని దర్శించున్న 15 వేల మంది

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి ఆలయంలో శుక్రవారం లక్ష్మీ అమ్మవారికి అర్చక బృందం దివ్య మనోహరంగా అలంకరించి బాలాలయ మండపంలో ఊంజల్ సేవ నిర్వహిచారు. ఉదయం కవచ మూర్తులను ఆరాధించిన అర్చకులు అభిషేకం, అర్చనలతోపాటు అష్టోత్తర పూజలు నిర్వహించారు. గజ వాహనంపై కల్యాణ సేవను ఊరేగించి నిత్యకల్యాణ పర్వాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సత్యదేవునికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం సాయంత్రం కొండకు చేరుకున్న భక్తులు ఉదయాన్నే విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించి క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం స్వామివారిని 15వేల మంది దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వతవర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉపాలయంలో అర్చకులు అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు.



అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు



బాలాలయంలో భక్తుల కోలాహలం



శ్రీవారి నిత్యతకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

భూదాన్‌పోచంపల్లి : గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని దంతూరు గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దంతూరులో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కంబాలపల్లి సత్తయ్య, వార్డు సభ్యులు లింగస్వామి, సిద్ధగోని లింగస్వామి, గోదాసు సంతోష, శ్రీశైలం, శ్రీను, శంకరయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీశైలంగౌడ్

పరిశ్రమ మూలంగా దెబ్బతిన్న పొలాల పరిశీలన

చౌటుప్పల్ రూరల్ : కొయ్యలగూడెం గ్రామపరిధిలోని రసాయన పరిశ్రమల మూలంగా దెబ్బతిన్న సమీప రైతుల పొలాలు, బోరుబావులను శుక్రవారం జేఏసీ చైర్మన్ కోదండరాం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వాటి గల కారణాల ఆరాతీశారు. అనంతరం గ్రామంలోని చేనేత కార్మికుల ఇండ్లలోకి వెళ్లి రంగుల అద్దకాన్ని పరిశీలించారు. ఆయన వెంట జేఏసీ నాయకులు ఈ. పురుషోత్తం, ప్రభాకర్‌రెడ్డి, పూస శ్రీనివాస్, దేశపాక శ్రీనివాస్, పల్లె వినయ్, బోరెం ధర్మేంధర్‌రెడ్డి, అరిగే లింగస్వామి,దేశట్ల బుచ్చయ్య, గుర్రం శేఖర్‌రెడ్డి, సంతోష్, పురుషోత్తం, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



పొలాలను పరిశీలిస్తున్న కోదండరాం

- కేజీబీవీల్లో ఇంటర్ వరకు అవకాశం
- అప్‌గ్రేడ్ చేయనున్న ప్రభుత్వం
- 'పది' తర్వాత పెరుగుతున్న విద్యకు దూరమవుతున్న బాలికలు
- ప్రభుత్వ సర్వేలో వెలుగు చూసిన నిజం
- బాలికల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి సర్కారు సంకల్పం
- వచ్చే ఏడాది నుంచి కస్తూర్బా విద్యాలయాలల్లో కాలేజీల ఏర్పాటుకు కసరత్తు



కస్తూర్బా కళాశాలలు..!

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ : కస్తూర్బా పాఠశాలలు ఇక కళాశాలలుగా అప్‌గ్రేడ్ కానున్నాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక బడి మధ్యలో మానేసిన బాలికల కోసం ఈ విద్యాలయాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక్కడ విద్యను కొనసాగిస్తున్న విద్యార్థినులు పదో తరగతి పూర్తి కాగానే చదువుకు స్వస్తి చెబుతున్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేల్లో ఈ విషయంలో వెలుగులోకి వచ్చింది. బాలికలు అర్థాంతరంగా చదువు మానేయకుండా ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రస్తుతం నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. దీనిపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించిన ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇందుకు శ్రీకారం చుట్టనుంది. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాలలు జిల్లాలో 10 పాఠశాలలుండగా ఆత్మకూరు(ఎం), భువనగిరి, బొమ్మలరామారం, చౌటుప్పల్, మోత్కూరు, సంస్థాన్‌నారాయణపూర్, భూధాన్‌పోచంపల్లి, వలిగొండ, తుర్కపల్లి తొమ్మది పాఠశాలలో 209 మంది విద్యనభ్యసిస్తున్నారు. అడ్డగూడూరు పాఠశాలలో పదో తరగతి బ్యాచ్‌లో విద్యార్థులు లేరు.

పట్టణాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న బాలికలు పదో తరగతి పూర్తికాగానే ఇంటికే పరిమితమవుతున్నారు. గ్రామీణ ప్రాంత బాలికలు ఇంటర్మీడియెట్ కోసం పట్టణాలకు వెళ్లాల్సిందే..! ఇందుకోసం రోజూ దాదాపు 10–20 కిలోమీటర్లు.. అంతకంటే ఎక్కువ ప్రయాణం చేయాల్సి వస్తున్నది. బాలికలను అంతదరూరం పంపించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు సుముఖంగా లేకపోవడంతో చదువు మాన్పిస్తున్నారు. దీంతో ఉన్నత విద్యనభ్యసించే బాలికల సంఖ్య తగ్గిపోతున్నది.

సర్వేతో మేల్కొన్న ప్రభుత్వం...

ఇటీవల ప్రభుత్వం ప్రాథమిక విద్యను అభ్యసించేవారు ఎంతమంది ఉన్నారు. ఇంటర్మీడియెట్ ఎందరు చదువుతున్నారనే అంశంపై సర్వే చేయించారు. చాలామంది బాలికలు పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్‌లో చేరడం లేదనే విషయం సర్వేలో తేలింది. అందులో గ్రామీణ ప్రాంత బాలికలు ఎక్కువ శాతం మంది ఇలా చదువును అర్థంతరంగా నిలిపివేస్తున్నారు. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. బాలికలు కూడా ఉన్నత విద్యనభ్యసించేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పలు నిర్ణయాలు తీసుకుంది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా చదువును కొనసాగించేలా చేసేందుకు వారికి అందుబాటులోనే కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో ప్రస్తుతం నడుస్తున్న కస్తూర్బా పాఠశాలల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

కసరత్తు షురూ...

కస్తూర్బా జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కసరత్తు చేయాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలందాయి. ఎక్కడెక్కడ ఈ కళాశాలలను ఏర్పాటు చేయాలనే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాలలు జిల్లాలో 10 పాఠశాలలుండగా అడ్డగూడూరులో పదో తరగతి బ్యాచ్‌లో విద్యార్థులు లేరు. మిగతా ఆత్మకూరు(ఎం), భువనగిరి, బొమ్మలరామారం, చౌటుప్పల్, మోత్కూరు, సంస్థాన్‌నారాయణపూర్, భూధాన్‌పోచంపల్లి, వలిగొండ, తుర్కపల్లి తొమ్మది పాఠశాలలో 209 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో ఎక్కడ అనువైన ప్రాంతాలుంటే అక్కడ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.



జూనియర్ కళాశాల ఏర్పాటుకు కసరత్తు...



జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలల్లో కళాశాలలను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది నుంచి కస్తూర్బా పాఠశాలల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల పదో తరగతి కాగానే చదువు మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశముంది. ఈ పాఠశాలల విద్యార్థులంతా పేదవారు, వీరు ఉన్నత విద్య అభ్యసించడానికి మార్గం ఏర్పడుతుంది. **–మందుగుల సుశీల, జీసీడీవో**

డ్రాప్ అవుట్లు తగ్గుతాయి...



కస్తూర్బాగాంధీ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరం. ఇక్కడే ఇంటర్‌వరకు చదువుకునేందుకు అవకాశం ఉండడంతో డ్రాప్‌అవుట్లు చాలా వరకు తగ్గుతాయి. అంతేకాకుండా పేద విద్యార్థినులకు ఇంటర్ పూర్తిచేసేందుకు అవకాశం దొరుకుతుంది. ప్రతి విద్యార్థిని ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు.

–భవాణి, ప్రిన్సిపాల్, కస్తూర్బాగాంధీ పాఠశాల, చౌటుప్పల్

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగనుంది...



కస్తూర్బాగాంధీ పాఠశాలను ఇంటర్మీడియెట్‌కు అప్‌గ్రేడ్ చేయడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగనుంది. కళాశాల ఏర్పాటు నిర్ణయంతో డ్రాప్‌అవుట్లు తగ్గడంతో పాటు బాల్య వివాహాలు తగ్గుతాయి. ఇంటర్మీడియెట్‌లో వృత్తివిద్య కోర్సులను ప్రవేశ పెట్టడం ద్వారా విద్యార్థులు తమ కాళ్ల మీద తాము నిలబడే అవకాశం ఏర్పడుతుంది.

–ధీరావత్ అనిత, స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ, తుర్కపల్లి

విద్యార్థులకు మేలు జరుగుతుంది...



ప్రభుత్వం కస్తూర్బాగాంధీ పాఠశాలలను కళాశాలలుగా మార్చడం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతుంది. పదో తరగతి కాగానే చదువు మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశముంది. ఇక్కడే ఇంటర్ వరకు చదువుకునేందుకు అవకాశం ఉండడంతో డ్రాప్‌అవుట్లు చాలా వరకు తగ్గుతాయి.

–మాధవి, ప్రిన్సిపాల్, కస్తూర్బా విద్యాలయం, బొమ్మలరామారం

ఇంటర్‌వరకు ఇక్కడే చదువుకునే అవకాశం...



ఇదివరకు పదో తరగతి వరకు మాత్రమే పాఠశాలలో చదువుకునే అవకాశం ఉండేది. దీంతో ఇంటర్ ఎక్కడ చదువాలో, ఎంత ఖర్చవుతుందో అని ఆందోళన ఉండేది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల నిశ్చింతగా ఇక్కడే ఇంటర్‌వరకు చదువుకునే అవకాశం ఉంటుంది.

–కరిష్మా, విద్యార్థిని, కస్తూర్బాగాంధీ పాఠశాల, చౌటుప్పల్

వలసల కుటుంబాలకు సౌకర్యం...



తల్లిదండ్రులు ఉపాధి కోసం వలస వెళ్లే కుటుంబాలకు చెందిన పిల్లలకు కస్తూర్బా పాఠశాలలతో ఎంతో మేలు జరుగుతున్నది. తల్లిదండ్రులు దూర ప్రాంతాలకు వలసపోయినా భయంలేకుండా ప్రస్తుతం పదో తరగతి ఉచితంగా చదువుకుంటున్నాం. ఇప్పుడు ఇంటర్ వరకు చదివే అవకాశం కల్పించడంతో ఉన్నత చదువులకు సైతం అవకాశం లభించింది.

–రెష్మా, పదో తరగతి, కస్తూర్బాపాఠశాల, ఆత్మకూరు(ఎం)

ఉన్నత విద్యభ్యసించవచ్చు...



ప్రభుత్వం పాఠశాల ఆవరణలోనే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయనుండటంతో ఉన్నత చదువులు చదువుతామనే ధైర్యం వచ్చింది. ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తుందని తెలియడం చాలా సంతోషాన్నిచ్చింది.

–డి.సోని, పదో తరగతి, కస్తూర్బా పాఠశాల, బొమ్మలరామారం

అప్‌గ్రేడ్ చేయడం సంతోషకరం...



కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ప్రభుత్వం కళాశాలగా మార్చుతుండడంతో సంతోషకరం. పదో తరగతి తరువాత ఎక్కడికి పోవాలి.. ఎక్కడ చదవాలి... తల్లిదండ్రులు చదివిస్తారా లేదా అనే బాధ ఉండేది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతో ఆనందంగా ఉంది.

–చెరుకుపల్లి జోత్స్న, విద్యార్థి, తుర్కపల్లి

చదువులకు బెంగ లేదు...



తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలతో పేద కుటుంబానికి చెందిన బాలికలకు బెంగ లేకుండాపోయింది. ప్రభుత్వం ఇప్పటికే కస్తూర్బా పాఠశాలల్లో మెరుగైన వసతులు సమకూర్చుతున్నది. పదో తరగతి పాసయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువుకోలేని వారికి ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎంతో ప్రయోజనం కలగనుంది.

–ఓర్సు మౌనిక, పదో తరగతి విద్యార్థి, మోత్కూరు

ఉన్నత చుదువులు కూడా ఇక్కడే...



పదో తరగతి పూర్తయిన తర్వాత ఎక్కడికి వెళ్లకుండా ఇక్కడే ఇంటర్మీడియట్ కూడా ఏర్పాటు చేయడం విద్యార్థులందరకీ ఆనందంగా ఉంది. ఆడపిల్లల సమస్యలను అర్థం చేసుకొని కన్న తండ్రిలాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచిస్తున్నందుకు మా అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం.

–కె.రాణి, పదో తరగతి, సంస్థాన్‌నారాయణపురం


రుస్తాపూర్‌లో మొక్కలకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ మారగోని రమాదేవి (ఫైల్)


ఇబ్రాహింపూర్‌లో మొక్కలు నాటుతున్న సర్పంచ్‌ఎడ్ల నీరజ (ఫైల్)


తిర్మలాపూర్‌లో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

ఆకాశంలో సగం.. అభివృద్ధిలో సింహభాగం

ఆదర్శంగా నిలుస్తున్న మహిళా ప్రజా ప్రతినిధులు

గ్రామ సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం

ప్రజారంజకంగా పరిపాలన

స్వచ్ఛభారత్, హరితహారంలో వందశాతం ప్రగతి

తుర్కపల్లి: ఆకాశంలో సగం.. అవనిలో సగభాగమైన మహిళలు ప్రజా ప్రతినిధులుగా ప్రజారంజక పాలన అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ గ్రామాలభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ప్రభుత్వ తమకు కల్పించిన రిజర్వేషన్‌ను సద్వినియోగం చేసుకుంటూ పురుషులకు దీటుగా తమ పరిపాలనను కొనసాగిస్తూ పాలనలో తమదైన ముద్ర వేసుకుంటున్నారు. మండలంలోని ఇబ్రాహింపూర్, కొండాపూర్, తిర్మలాపూర్, రుస్తాపూర్ గ్రామాలు మహిళా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, ఉపాధిహామీ పనులు 100 శాతం పూర్తిచేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

హరితహారంలో ఆదర్శం ఇబ్రాహింపూర్...

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరతహారం కార్యక్రమంతో పాటు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని నూటికి నూరుపాళ్లు అమలు చేస్తుండడమే కాక నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది ఇబ్రాహింపూర్. గ్రామంలో ఈ వీధిలో చూసినా ఏపుగా పెరుగుతున్న మొక్కలు స్వాగతం పలుకుతుంటాయి. చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చటి పంట పొలాలు, కొబ్బరి చెట్లతో కోనసీమను తలపిస్తుంది ఈ గ్రామం. సమష్టి భాగస్వామ్యంతో మహిళా సర్పంచ్ ఎడ్ల నీరజ ప్రజలందరినీ ఎకతాటిపైకి తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. మహిళా రైతులు ఉపాధి కూలీలు,యువకులు, మొక్కల పెంపకంతో పాటు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు వచ్చారు. గ్రామంలోని కాలనీలు ప్రభుత్వ స్థలాలు,పాఠశాలలు రోడ్లకు ఇరువైపులమొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు గాను దాతల సహకారంతో ట్రీ గార్డులను ఏర్పాటు చేసి ట్యాంకర్లు ఉపాధి కూలీల సహకారంతో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి గ్రామాన్ని హరితతోరనంగా మార్చారు. అంతేకాకుండా గ్రామంలో 381 ఆవాసాలు ఉండగా మరుగుదొడ్లులేని 51 ఆవాసాలు గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్లను నిర్మించారు. ప్రతి ఇంకి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన గ్రామంగా తీర్చిదిద్దారు. ఇటీవల కలెక్టర్ అనీతారామచంద్రన్ గ్రామాన్ని సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణం, హరితహారం తదితర పనులు జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర గ్రామాలు ఇబ్రహింపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

మహిళా చైతన్యం.. ఆదర్శంగా గ్రామం...

చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మండలంలోని తిర్మలాపూర్ సర్పంచ్ ఐనాల చైతన్య నిరూపించారు. గ్రామంలో మహిళల సహకారంతో భూగర్భ జలాల పెంపు, పారిశుధ్య పరిరక్షణకు నడుం బిగించారు. ఇందుకోసం ఉపాధి పనులను సద్వినియోగం చేసుకున్నారు. గ్రామానికి నిర్ధేశించిన సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాన్ని 100 శాతం పూర్తిచేశారు. గ్రామంలో 200 ఆవాసాలుండగా మరుగుదొడ్లులేని ఆవాసాలను గుర్తించి ఉపాధిహామీలో భాగంగా టాయిలెట్లు నిర్మించుకునేలా కృషిచేశారు. గ్రామస్తుల సహకారంతో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి నిర్దేశించిన 40వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించిన గ్రామంగా తిర్మలాపూర్ నిలిచింది.

స్వచ్ఛతలో ఆదర్శం కొండాపూర్...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కొండాపూర్ ఆదర్శంగా నిలుస్తున్నది. 100 శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి నియోజకవర్గంలో ఆదర్శంగా నిలుస్తున్నది. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో నిధులకు కొరతలేకపోయినా ప్రజల్లో చైతన్యం పెంచేందుకు సర్పంచ్ గోనె స్వరూప ఎంతగానో కృషి చేశారు. గ్రామస్తులతో పలు దఫాలు సమావేశాలు ఏర్పాటుచేసి స్వచ్ఛమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామంలో మొత్తం 350 ఆవాసాలుడంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా కృషిచేశారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకునేలా చూశారు. వందశాతం పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో సర్పంచ్ కృషిని ప్రజలు కొనియాడుతున్నారు.

రుస్తాపూర్‌లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం...

మండలంలోని రుస్తాపూర్ గ్రామం సర్పంచ్ మారగోనిరమాదేవి నిరంతర కృషి, గ్రామస్తుల సహకారంతో వందశాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి స్వచ్ఛమైన గ్రామాల జాబితాలో నిలిచింది. గ్రామంలో మొత్తం 207 ఆవాసాలు ఉండగా మరుగుదొడ్లులేని ఆవాసాలను గుర్తించి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడంతో పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా గ్రామంలో వీధి దీపాలకు ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు.

మహిళా చైతన్యంతోనే వందశాతం స్వచ్ఛత...



-ఐనాల చైతన్య, సర్పంచ్ తిర్మలాపూర్

మహిళా చైతన్యంతోనే గ్రామంలో వందశాతం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిరాణాన్ని చేపట్టగలిగాం. ఉపాధి నిధులను సద్వినియోగం చేసుకునేందుకు పలుమార్లు అవగాహన సమావేశాలు నిర్వహించాం. గ్రామంలో గుర్తించిన ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకొని ఆదర్శంగా నిలుపడంలో సఫలమయ్యాం.

విప్ సునీతా సహకారంతో వందశాతం మరుగుదొడ్లు...



-గోనె స్వరూప, సర్పంచ్ కొండాపూర్

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చొరవ, గ్రామస్తుల సహకారంతోనే మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణంలో గ్రామాన్ని ఆదర్శంగా నిలిపాం. ప్రతి వీధిలో మురుగుకాల్వలు నిర్మించడం, ఇంకుడు గుంతలతో గ్రామం వందశాతం పరిశుభ్రంగా తయారైంది.

అన్ని గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా రూపు దిద్దుకోవాలి...



-ఎంపీడీవో జలేందర్‌రెడ్డి

మండలంలో ఇబ్రాహింపూర్, కొండాపూర్, తిర్మలాపూర్, రుస్తాపూర్ గ్రామాలు వందశాతం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి ఆదర్శంగా నిలిచాయి. హరితహారంలో సైతం పురోగతిని సాధించడం అభినందనీయం. అన్ని గ్రామాలు ఆదర్శ గ్రామాల జాబితాలో చేరడానికి కృషి చేస్తున్నాం.

గ్రామస్తులు, దాతల సహకారం మరువలేనిది...



-ఎడ్ల నీరజ, సర్పంచ్ ఇబ్రాహింపూర్

గ్రామంలో చేపట్టిన హరిత హారం విజయవంతానికి గ్రామస్తులు, దాతల సహకారంతో పాటు అధికారుల సహకారం మరువలేనిది. వీధులు, కాలనీల్లో మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్లే గ్రామాన్ని హరిత తోరణంగా మార్చగలిగాం.

పథకాల అమలుకు సహకరించాలి...



-మారగోని రమాదేవి, సర్పంచ్ రుస్తాపూర్

గ్రామస్తుల సహకారం ప్రత్యేక కార్యాచరణతోనే గ్రామ సమగ్రాభివృద్ధి సాధ్యమైంది. గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించాం. ప్రత్యేక కార్యచరణతో గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపడుతున్నాం. గ్రామంలో 50శాతం పైగా వీధి దీపాలకు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేశాం. ప్రతి వీధిలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు హరితహారంలో వందశాతం లక్ష్యం సాధించాం.




వ్యాయామంతోనే ఆరోగ్యం

-ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, సినీ నటుడు సుమన్

భువనగిరి టౌన్ : నిత్య జీవితంలో వ్యాయామాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని భువనగిరి శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మొట్టమొదటిసారి రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. బాడీ బిల్డింగ్ పోటీల్లో జిల్లా బిల్డర్స్ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీనటుడు సుమన్ మాట్లాడుతూ వ్యాయామంతో ఒత్తిడిని జయించవచ్చని చెప్పారు. అందుకు తానే ప్రత్యేక్ష ఉదాహరణ అని చెప్పిన ఆయన గత కొన్నేళ్ల తన సినీ ప్రస్తానాన్ని వివరించారు. తాను చదువుకునే రోజుల్లో బాడీ బిల్డర్లకు క్రేజ్ ఉండేది కాదన్నారు. బాడీ బిల్డర్‌గా మారేందుకు ఎంతో శ్రమపడాలని, అందుకోసం ఇష్టమైన అలవాట్లు సైతం మానుకోవాల్సి ఉంటుందన్నారు. బాడీబిల్డర్లుగా మారేందుకు కష్టపడుతున్న ఉత్సాహవంతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, కౌన్సిలర్ పోలిశెట్టి అనీల్ కుమార్, ఎన్ఆర్ ఫిట్‌నెస్ జిమ్ నిర్వాహకుడు హీరేకార్ రమేశ్, టీఆర్ఎస్ నాయకులు కొల్పుల అమరేందర్, నక్కల చిరంజీవియాదవ్, సుర్వి శ్రీనివాస్, వల్లపు ప్రవీణ్‌కుమార్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం

SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లికార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

షీటీంతో ఆకతాయి పనులకు అడ్డుకట్ట

- 90వేల మందికి అవగాహన
- 6 బాల్యవివాహాల నిలిపివేత

సంస్థాన్‌నారాయణపురం: సమాజంలో మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అరాచకాలు, నేరాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాచకొండ పోలీస్‌కమిషనర్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్‌లలో షీటీంలను 24-17-2014న ఏర్పాటు చేసింది. ఈ షీటీంల ద్వారా గ్రామాల్లో జరుగుతున్న భ్రూణహత్యలు,శిశువిక్రయాలను నిలువరించడం, బాల్యవివాహాలు జరుగకుండా ఆపివేయడం ముఖ్య ఉద్దేశంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కళాశాలల్లో అమ్మాయిలను ఎవరు వేధించిన,ఆకతాయి పనులు చేసిన వారిని అరెస్టు చేయడం జరుగుతున్నది.ఈ షీటీంలో నలుగురు పురుషులతో పాటు మహిళా కానిస్టేబుల్, ఒక ఎస్సై, ఒక డీఎస్పీ స్థాయి మహిళా అధికారి పర్యవేక్షకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. షీటీం పోలీసులు రోజుకో గ్రామం ఎంచుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదని అమ్మాయికి 18 ఏండ్లు, అబ్బాయికి 21 ఏండ్లు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని చెబుతున్నారు. అలా ఎవరైనా బాల్యవివాహాలు చేసినా వారికి సహకరించినా తల్లిదండ్రులపై, పెళ్లి కుదిర్చిన వారికి పూజారులకు కూడా శిక్ష అనుభవించవల్సి ఉంటుందంటూ ప్రచారం చేస్తున్నారు. కళాశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఎటువంటి ఆకతాయి పనులు చేసిన వారిని పట్టుకొని కౌన్సిలింగ్ వారి తల్లిదండ్రుల సమక్షంలో ఇస్తున్నారు.అదే అదునుగా ఆకతాయి పనులు చేసిన వారికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.రాచకొండ పోలీస్‌కమిషరేట్ పరిధిలో ఇప్పటి వరకూ 330 వరకు అవగాహన సదస్సులు నిర్వహించి 90వేల మందికి అవగాహన కల్పించారు.చౌటుప్పల్ షీటీం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 6 బాల్యవివాహలను నిలిపివేయడం జరిగింది.దాదాపు 300 కేసులను పరిష్కరించారు.కళాశాలలో నాయకత్వ లక్షణాలు ఉన్న వారికి (షీ ఫర్ హర్)అనే కొత్త పథకం ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.ఎవరికైనా ఏదైనా సమస్య ఎదురైనపుడు 100 నెంబర్‌కుగాని, 9490617111 వాట్సాప్ నెంబరుకు సమాచారం అందజేయాలని తెలియజేస్తున్నారు.షీటీం ద్వారా మహిళలకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.



తండాల్లో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు(ఫైల్)



కళాశాలలో విద్యార్థులకు కార్యక్రమాల వివరాలు తెలియజేస్తున్న షీటీం సభ్యులు (ఫైల్)

షీటీంతో మహిళలకు పూర్తి రక్షణ



రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ ప్రాంతంలో ఎక్కడనైనా మహిళలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా షీటీం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుంది. మాకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. మహిళల సమస్యలను పరిక్షరించడంతో పాటు మహిళల భద్రత, రక్షణ చట్టాలు,హక్కులపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. కళాశాలల్లో అమ్మాయిలను ఎవరు వేధించినా, ఆకతాయి పనులు చేసినా వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తున్నాం.మహిళల రక్షణకు, భద్రతకు షీటీం ఎల్లపుడు కట్టుబడి ఉంటుంది.

- ఎస్‌కే సలీం, ఏఎస్సై షీటీం, చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్

ఎమ్మెల్యేకు ఘనసన్మానం



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

చౌటుప్పల్ రూరల్ : మునుగోడు నియోజవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం పీపల్‌పహాడ్ గ్రామ టీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయడం పట్ల పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రోషనగారి అశోక్‌గౌడ్, కొన్‌రెడ్డి భిక్షం, వినుకొండ సత్యనారాయణ, ఎర్ర అంజయ్య, ఊడుగు పద్మయ్యగౌడ్, సిల్వేరు సత్తయ్య ఉన్నారు.

సెయింట్ ఆన్స్ పాఠశాల వితరణ

మోత్కూరు : మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయవాడ స్నేహ సొసైటీ ఫర్ బ్లైండ్ సంస్థకు విరాళాలను అందజేశారు. శుక్రవారం పాఠశాల యాజమాన్యం రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహరెడ్డి ద్వారా రూ.35 వేలను సంస్థ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పసల మరియన్న వైస్ ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయులు ఎస్.మనోహరాచారి పాల్గొన్నారు.

విలేకరికి సామేలు పరామర్శ



విలేకరి నాగయ్యను పరామర్శిస్తున్న సామేలు

అడ్డగూడూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిర్రగూడూరు గ్రామానికి చెందిన విలేకరి కడియం నాగయ్యను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు శుక్రవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు చౌగోని సత్యం గౌడ్, మందుల కృష్ణ, సత్తయ్య, పరమేశ్ ఉన్నారు.

అమ్మవారికి కుంకుమార్చన

రామన్నపేట:మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం మూడో శుక్రవారం పురస్కరించుకొని లక్ష్మీ కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చకులు రవిపంతులు, ప్రసదాచార్యులు వేదమంత్రాలతో, మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, వైస్ చైర్మన్ కోట నరేందర్, కొంపెల్లి సుదేశ్ సుమలత, యాట విష్ణు, కమిటీసభ్యులు శిలా నాగభూషణం, గంజి నరేశ్, కొంపెల్లి వెంకన్న, స్వామి, శంకరయ్య, పారిజాత పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మహిళలు

నేడు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రాక

అడ్డగూడూరు:మండలంలోని మానాయుకుంట, చిన్నపడిశాల గ్రామాలలో మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో 33/11 కెవి విధ్యుత్ సబ్‌స్టేషన్లను శనివారం ప్రారంభించనున్నట్లు ఆనంతరం మోత్కూర్ మండల ప్రజాపరిషత్ సమావేశంలో పాల్గోనున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆయుత ధర్మదీక్ష గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రిక విడుదల చేస్తున్న ఉద్యోగులు

రామన్నపేట : తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి చింతల రాకేశ్ భవాని ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయుత ధర్మ దీక్ష గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనయే ధ్యేయంగా, ప్రస్తుత సీపీఎస్ విధానం రద్దును కోరుతూ ఈ నెల 7వ తేదీన సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఓపెన్‌గ్రౌండ్‌లో 10వేల మందితో ఆయుత ధర్మదీక్షలో పాల్గొంటున్నామన్నారు. దానికి సంబంధించిన గోడపత్రికను బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించారు. పాత పెన్షన్ సాధనయే లక్ష్యంగా ఈ దీక్ష జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏ.ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సాలయ్య, రామారావు, నరేందర్ రెడ్డి, రేవతి, రవీందర్ బోధనేతర సిబ్బంది షరీఫ్, ప్రదీప్, రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, ఇస్టియాక్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రేణుక

మోత్కూరు : గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మండలంలోని పనకబండ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన రేణుక కోరారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ గ్రామ సభలో మాట్లాడారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధిలో తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పి.విష్ణుమూర్తిగౌడ్, పంచాయతీ కార్యదర్శి శంకర్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

రామన్నపేట : వీఆర్ఏ సాయిలును అకారణంగా హత్య చేసిన ఇసుక మాఫియాను కఠినంగా శిక్షించాలని మండల వీఆర్ఏ సంఘం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోడిప్యూటీ తహసీల్దార్ ఎండీ ఇబ్రహీంకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వారు తెలిపారు. వీఆర్ఏల మండలాధ్యక్షుడు జినుకల శంకరయ్య మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ సాయిలు ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో నజీర్, హాజీపాషా, నరేంద్రచారి, నాగరాజు, రమేశ్, స్వామి, అర్చన, యాదయ్య, జినుకల శ్రీనివాస్, నర్సింహ, వెంకన్న, కుమారస్వామి, ధనలక్ష్మి, పూజ ఉన్నారు.

ఉత్తరమ్మకు ఎమ్మెల్యే నివాళులు

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : ఉత్తరమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. పట్టణ ఎంపీటీసీ చింతల భూపాల్‌రెడ్డి తల్లి ఉత్తరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, ఎండీ ఖలీల్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

చేనేత కార్మికులకు ఉచిత శిక్షణ

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో పీఎం కేవీవై పథకం(ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన)లో భాగంగా చేనేత కార్మికులకు ఇస్తున్న ఆర్‌పీఎస్(రికగ్నిషన్ ఆఫ్ ప్రయిర్ లెర్నింగ్) పై రెండు రోజుల ఉచితశిక్షణ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణను చేనేత సహకార సంఘ మండలాధ్యక్షుడు కందగట్ల భిక్షపతి ప్రారంభించారు. ఈ ఉచిత శిక్షణను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీబాలజీ రామకృష్ణ దేవాలయం అధ్యక్షుడు బడుగు మాణిక్యం, నాయకులు బొంగు జంగయ్యగౌడ్, బడుగు అంజయ్య, వేణు, రాపోలు శ్రీరాములు, గంజి వెంటేశ్వర్లు పాల్గొన్నారు.



ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భిక్షపతి

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్
35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మీ - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
35 MM A/C
ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్-కూకట్‌పల్లి
సినీపోలిస్-మల్కాజ్‌గిరి
మంత్రామాల్ -అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక- కాప్రా
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రభుత్వ పథకాలను కళా రూపాల ద్వారా ప్రచారం చేయాలి

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను కళా రూపాల ద్వారా గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని టీఆర్ఎస్ సంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు నల్ల కృష్ణస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సంస్కృతిక విభాగం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కళలు కన్న బంగారు తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అయ్యే విధంగా, సంస్కృతిక విభాగం కమిటీ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో సంస్కృతిక విభాగం మండల ప్రధాన కార్యదర్శి మేడి చంద్రశేఖర్, నాగరాజు, మల్లికార్జున్, ఉదయ్, వెంకన్న, సుభాష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణస్వామి

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

రాజాపేట : పిపుల్స్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బేగంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు మూల పూజిత, శ్రవణ్‌కుమార్, పద్మ, రమ్య, దివ్య, శ్రీవాణి ప్రథమ స్థానంలో నిల్వగా, వారిని రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహూమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెండెం నాగర్జున, శౌరి, వేణుగోపాల్, నరేందర్‌రెడ్డి, రాజు కర్ణకర్, బాలరాజు, ప్రదీప్, సత్యం, నర్సింహాచారి ఉన్నారు.

మిమిక్రీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన నరేందర్

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ భాషా సంస్కృతి శాఖ సౌజన్యంతో ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మిమిక్రీ డే సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల మిమిక్రీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ఆత్మకూరు(ఎం) వాసి బొడ్డునరేందర్ తన మిమిక్రీ కళను ప్రదర్శించి ప్రతిభ కనబర్చడంతో ఉమ్మడి రాష్ట్రాల స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా నరేందర్ శుక్రవారం మిమిక్రీ పితామహుడైన నేరెల్ల మాధవ్ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. అనంతరం ఎంపీపీ కాంబోజుభాగ్యశ్రీభానుప్రకాశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, స్థానిక సర్పంచ్ బీసు చందర్‌గౌడ్, ఉప సర్పంచ్ యాస కవిత, టీఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మేడి రామనర్సయ్య, నేతాజీ యోజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, వెంకటేశ్వర్లుతో పాటు కళాకారులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి
- స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన



సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, అధికారులు

భువనగిరిఅర్బన్: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2018లో భాగంగా పట్టణం ర్యాంకు సాధించుటకు శుక్రవారం పట్టణంలోని 4, 5, 6, 9, 12, 13, 14, 19, 21, 22, 23, 25 వార్డుల ప్రజలతో, హోటల్స్, ప్రైవేటు దవాఖానాలు, విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలల్లో మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో ఏర్పాటు చేసిన తడిపొడి చెత్త బుట్టల్లో చెత్త వేయాలన్నారు. ఎప్పటికప్పుడు తడిపొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకూడదన్నారు. కౌన్సిలర్లు వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కరపత్రాలు పంపిణీ, ర్యాలీలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో వైస్ చైర్‌పర్సన్ మహలక్ష్మి, కౌన్సిలర్లు కుక్కదువు లతాశ్రీ, నువ్వుల ప్రసన్న, తాడూరి భిక్షపతి, తాడెం లావణ్య, చిట్టిప్రోలు సువర్ణ, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, రఘునాథ్, యాట భారతమ్మ, పోతంశెట్టి మంజుల, బోగ వెంకటేశ్, మహిళా సంఘాల సభ్యులు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫ్లెక్సీ, బ్యానర్లు తొలగింపు..

స్వచ్ఛ సర్వేక్షన్ 2018లో భాగంగా ఈ నెల 8న ఢిల్లీ కేంద్ర బృందం భువనగిరి పట్టణాన్ని సందర్శించనుంది. ఈ సందర్భంగా పట్టణంలో ఎలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదని మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు నేటి నుంచి తొలగించనున్నట్లు పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



భువనగిరిఅర్బన్: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరాపై విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు భువనగిరి డివిజన్ ఇంజినీర్ కార్యాలయ ఆవరణలో పట్టణ విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల విద్యుత్‌పట్ల ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వడం అభినందనీయమన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పెంట శ్రీనివాస్, బర్రె అయిలయ్య, బండారు శ్రీనివాస్, భిక్షపతి, సత్యనారాయణ, సలీం, సోమేశ్వర్, నర్సింహ, రవి, కృష్ణమాచార్యులు, సుదర్శన్ పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

భువనగిరి టౌన్ : ప్రభుత్వ పాఠశాల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు ఎస్ఎంసీ చైర్మన్లు పర్యవేక్షించాలని జీసీడీవో(గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) సుశీల అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ ఒక రోజు శిక్షణ శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యాజమాన్య కమిటీల నిర్మాణం, పాలనా బాధ్యతలు, మధ్యాహ్న భోజన పథకం, సమాచార హక్కుల చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, స్వచ్ఛ విద్యాలయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు ఎన్.పురుషోత్తంరెడ్డి, జోసఫ్, ప్రధానోపాధ్యాయులు రవివర్ధన్, భాస్కర్, అనంతరెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్, చిత్తరంజన్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు బీజేపీ మద్దతు

భువనగిరిఅర్బన్: ఎస్సీ వర్గీకరణకు బీజేపీ పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆధ్యాత్మిక జీవన సాధన సిద్ధగురువులకే సాధ్యం



భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తున్న సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరిరూరల్ : ఆధ్యాత్మిక జీవన సాధన సిద్ధగురువులకే సాధ్యమవుతుందని సిద్ధగురు రమణానందమహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో నిర్వహిస్తున్న శిరిడీ సాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. సిద్ధగురువులకు తనను తాను అర్పించుకోవటంతో శిష్యులకు మోక్షప్రాప్తి సిద్ధిస్తుందన్నారు. సాయి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి ముక్తి మార్గం వైపు పయనించాలన్నారు.



హాజరైన భక్తులు

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్



పాఠకులకు అందుబాటులోకి తెచ్చిన పుస్తకాలను చూపిస్తున్న అమరేందర్‌గౌడ్

భువనగిరి టౌన్ : గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పట్టణంలోని మీనానగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అందజేసిన పుస్తకాలను శుక్రవారం పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పాఠ్యపుస్తకాలతో పాటు పాఠకుల కోసం ఆధ్యాత్మిక, చారిత్రాత్మక పుస్తకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బానోతు బాలమ్మ, పాలకవర్గ సభ్యులు పాలిశెట్టి అనిల్‌కుమార్, పాఠకుల సంఘం అధ్యక్షురాలు బండారు జయశ్రీ, పాఠకులు ఆర్.వెంకటరెడ్డి, యాదగిరిస్వామి, నీలం శ్రీనివాస్, గఫార్, ఆసిఫ్, చిరంజీవియాదవ్, కొల్పుల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈపాస్ మిషన్లతో అక్రమాలకు చెక్



ఈపాస్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్

భూదాన్‌పోచంపల్లి : పౌర సరఫరా వ్యవస్థలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈపాస్ విధానం ప్రవేశపెట్టిందని ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐదో రేషన్ దుకాణంలో ఆమె ఈ పాస్‌మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇక నుంచి సక్రమంగా రేషన్ సరుకులు అందటంతో పాటు రేషన్ దుకాణం నిర్వాహణ పారదర్శకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ చెరుకు ఆనంద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



దివ్యాంగురాలికి బస్‌పాసు అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

భువనగిరిరూరల్ : టీఆఎస్‌ఆర్టీసీ సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోద శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో ఆధ్వర్యంలో మండలంలోని బొల్లేపల్లిలో శుక్రవారం దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ముక్కిడి బాలయ్య, గోద మల్లేశం, ఎండీ ఫకీర్, ఊదరి శంకరయ్య, వీరస్వామి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింహ, సిబ్బంది ఎల్లయ్య, సుదర్శన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వలిగొండ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ శ్రీరాముల నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని లోతుకుంట గ్రామ సమీపంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది నెలల్లో ప్రారంభమవుతున్న పదోతరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ దుర్గ, కంచెనపల్లి సర్పంచ్ రమేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ నాగరాజు

అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పీఆర్వో జగదీశ్

భువనగిరి టౌన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పీఆర్వో జగదీశ్ అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ శాంతిచక్ర ఇంటర్నేషనల్ సంస్థ కళాకారులచే దాదాపు 70 నిమిషాల పాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై నృత్య ప్రదర్శన ఉంటుందని చెప్పారు. అంతకుముందు ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ సహాయ కార్యానిర్వాహక అధికారి చింతమల్ల చలపతి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలి

మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 7న నిర్వహించే భూదాన్‌పోచంపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కరపత్రాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని టీఆర్ఎస్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు బందెల ఆనందం, మెరుగు జెన్నయ్య, దేవరపల్లి బుచ్చిరెడ్డి, తంతరపల్లి వెంకటేశంగౌడ్, చినుకాని శంకరయ్య, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, ఏనుగు కిషన్‌రెడ్డి, చెక్క నర్సింహ, కొయ్యడ నర్సింహగౌడ్, ఉప్పునూతన నర్సింహ, జెమ్మడి ముత్యంరెడ్డి, కర్నాటి అంజమ్మ, గుండు మధు, బూడిద మారయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలి



వలిగొండ : విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా ఆ కళాశాల విద్యార్థులు నాతాళ్లగూడెం, అక్కంపల్లి గ్రామాల్లో శుక్రవారం సేవాకార్యక్రమాలు చేపట్టారు. మొక్కలు నాటడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంప చెట్లను నరికివేశారు. ఈ పనులను కళాశాల ప్రిన్సిపాల్ లైబ్రేరియన్ మంగ్యానాయక్‌తో కలిసి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సంగీత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేం


టీఎన్జీవో ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవినాయక్


సమావేశానికి హాజరైన ఉద్యోగులు

భువనగిరి టౌన్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రావిభద్రారెడ్డి గార్డెన్‌లో శుక్రవారం రాత్రి టీఎన్జీవో ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కలెక్టర్ అనితారామచంద్రన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఆకాంక్షను సకల జనుల సమ్మెతో ఉద్యోగులు చాటి చెప్పారన్నారు. ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న ఏకైకవ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆరే అన్నారు. అందుకే రాష్ట్రంలో ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ నడుస్తున్నదన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉన్నదన్నారు. ఉద్యోగులకు అన్ని విధాలా సహకారమందిస్తామన్నారు. కలెక్టర్ అనితారామచంద్రన్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేసి జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలన్నారు. అనంతరం టీఎన్జీవో ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, ఆర్డీవో ఎం.వెంకటభూపాల్‌రెడ్డి, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జగన్, టీజీవో జిల్లా అధ్యక్షుడు టీసీ వెంకటేశం, కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు సహదేవ్ పాల్గొన్నారు.

వ్యవసాయదారులను రక్షించాలి


దోతిగూడెంలో వ్యవసాయ క్షేత్రం వద్ద బోరు బావి నీటిని పరిశీలిస్తున్న కోదండరామ్

భూదాన్‌పోచంపల్లి : వ్యవసాయదారులను రసాయన పరిశ్రమల భారి నుంచి రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దోతిగూడెంలోని రసాయన పరిశ్రమలను ఆయన సందర్శించి, అక్కడి పంట పొలాలను పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం మూలాన ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి చేరుకున్నారన్నారు. వారికి పరిశ్రమలు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ క్షేత్రాలకు దగ్గరగా, జనావాసాలకు సమీపంలో రసాయన పరిశ్రమలకు అనుమతులు ఇవ్వొద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆయనతో పాటు జేఏసీ నాయకులు పూస శ్రీనివాస్ ఓయూ జేఏసీ నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చందుపట్ల విద్యార్థులు ఎంపిక

భువనగిరిరూరల్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ నెల 8,9 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు, మండలంలోని చందుపట్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు భవ్యశ్రీ, అఖిల, సాయి కృష్ణ, మధు, అఖిల, ఉదయశ్రీ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కోనేటి గోపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు జమ్ముల హేమలతారమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోడ విద్యాసాగర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

యువత క్రీడల్లో రాణించాలి


యువతకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్ : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని తెలంగాణ పరిరక్షణ సమితి సభ్యులు బోళ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శారాజీపేట, కొల్లూరు, టంగుటూరు తదితర గ్రామాల్లో యువకులకు ఉచితంగా వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కిట్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాగరాజు, వేణు, శివ, రవి, మురళి, రమేశ్ తదితరులు ఉన్నారు.

రూ.16 కోట్లు వసూలు చేయడమే లక్ష్యం


మాట్లాడుతున్న డీపీవో భిక్షం

ఆలేరు రూరల్ : జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీల నుంచి పన్నుల రూపంలో మార్చి నెల చివరి నాటికి రూ.16కోట్లు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు రూ. 3 కోట్లు వసూలు చేశామని జిల్లా పంచాయతీ అధికారి భిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసి, ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నదే తమ లక్ష్యమన్నారు. వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న రిజిష్టర్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నామన్నారు. అనుమతులు లేని లే అవుట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లే అవుట్ల ద్వారా గ్రామ పంచాయతీలకు వచ్చిన భూముల్లో హరితహారం కింద చెట్లు నాటేలా కృషి చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ


చికిత్స పొందుతున్న పన్నీరు భరత్ పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మోటకొండూర్ : గత డిసెంబర్ 17న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్వీ ఆలేరు నియోజక వర్గం కార్యదర్శి పన్నీరు భరత్, ముత్తిరెడ్డి గూడెం టీఆర్ఎస్ యూత్ విభాగం గ్రామ ఉపాధ్యక్షుడు ఆడెపు మహేశ్‌ను మండల టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం పరామర్శించారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే పన్నీరు భరత్, మహేశ్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు ఆడెపు విజయస్వామి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల రవి, ఉపాధ్యక్షుడు నర్సింహ, ఆడెపు శ్రీను, ఏక్ చంద్రారెడ్డి, ఏలూరి వెంకటేశ్, వార్డు సభ్యులు పంతుల శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చాడ బాలయ్య, ముత్తిరెడ్డి గూడెం ప్రధాన కార్యదర్శి నర్సింహ(నాని), ఎరుకల అనసూయ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాజాత


కళాజాత నిర్వహిస్తున్న కళాకారుల బృందం

మోటకొండూర్ : స్వచ్ఛ భారత్ పథకం కింద గ్రామాల్లో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై శుక్రవారం జిల్లా కళాకారుల బృందం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో తమ ఆట పాటలతో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణంతో కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కళాకారుల బృందం నాయకులు జహంగీర్, కరుణాకర్, కృష్ణ, విజయ, చరణ్‌రాజు, కిట్టు లావణ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాజు జన్మదినం


రాజుకు కేక్ తినిపిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : టీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు రెడ్డబోయిన రాజు జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ అధికార ప్రతినిధి సందెల భాస్కర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల వెంకటేశ్‌గౌడ్, నాగిర్తి గోపిరెడ్డి, పాండవుల భిక్షపతి, గుర్రం నర్సింహులు, గజ్జెల రాజు, బిల్లకూరు రాజు, వేముల రాజు ఉన్నారు.

భాషా పండితులకు

పదోన్నతులు కల్పించాలి

ఆత్మకూరు(ఎం) : భాషా పండితులకు ప్రభుత్వం వెంటనే పదోన్నతులు కల్పించాలని భాషా పండితుల పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో భాషా పండితుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 17,18 జారీ చేస్తూ పదోన్నతులు కల్పిస్తే, ప్రభుత్వానికి పండితులు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో హరిత, సత్తయ్య, నాగమల్లు, దిల్‌ఖుష్ పాతిమాతో పాటు రవీందర్, మధుకర్, రామస్వామి, సత్యనారాయణ, గ్రుజారాణి, రాధిక పాల్గొన్నారు.

గంప వ్యాపారానికి రుణాలందించాలి

ఆలేరు రూరల్ : ప్రతి పూసల తల్లికి గంప వ్యాపారం చేసేందుకు బ్యాంకుల నుంచి రూ. 2 లక్షల రుణాలు సబ్సిడీపై ప్రభుత్వం అందజేయాలని పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్, భూమి అందించాలన్నారు. సమావేశంలో నాయకులు తుపాకుల లక్ష్మయ్య, వీరన్న, వెంకటేశ్, గంగాధర్, బాలమ్మ, వెంకటమ్మ, ఎస్తేరు, లక్ష్మి, కోనేటి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

బతుకమ్మ వరి విత్తనాల

సాగుపై అవగాహన

ఆలేరు రూరల్ : బతుకమ్మ వరి విత్తనాలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చునని ఆలేరు వ్యవసాయాధికారిణి ఎస్. పద్మజ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకకు చెందిన రైతులు బెదరబోయిన మల్లేశం, ఎల్లయ్యల వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతులకు విత్తన పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం 25 మంది రైతులకు బతుకమ్మ వరి విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



మరుదొడ్ల పనులను పరిశీలిస్తున్న సందీప్ కుమార్, ఎంపీడీవో నరెందర్‌రెడ్డి

జిల్లా స్వచ్ఛ భారత్ ప్రేరక్ సందీప్ కుమార్

భూదాన్‌పోచంపల్లి : జూన్ 2 నాటికి జిల్లాలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా స్వచ్ఛ భారత్ ప్రేరక్ ధరావత్ సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని పద్మానగర్‌కాలనీ, జూలూరు గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1 లక్షా 24 వేల 79 ఆవాసాలకు ఉన్నాయన్నారు. అందులో ఇప్పటివరకు 85,765 ఆవాసాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 331 గ్రామాలకు 72 గ్రామాల్లో ఓడీఎఫ్ సాధించామన్నారు. జిల్లాలో జనవరి 26 వరకు పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, మార్చి 31 వరకు ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి మండలాలు మిగతా మండలాలు జూన్ 2 వరకు అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జూన్ 2 వరకు ఇంటిలో మరుగు దొడ్డి నిర్మించుకోని వారికి రేషన్ కార్డు, తాగునీటి సరఫరా, కరెంట్ సరఫరా, పింఛన్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే 6 గ్రామాలను ఓడీఎఫ్‌గా మార్చామని, ఈ నెలాఖరు వరకు మరో ఐదు గ్రామాలు ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నల్ల బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దల బాబు పాల్గొన్నారు.

పోచంపల్లిలో కలకత్తా విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : చేనేత వస్త్ర ఉత్పత్తిలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భూదాన్‌పోచంపల్లిని శుక్రవారం కలకత్తాలోని భణీపూర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 68 మంది ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు సందర్శించారు. చేనేత గృహాల్లోని మగ్గాలపై కార్మికులు తయారు చేసే వస్త్రాలను తిలకించారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. ఎంతో ప్రాచీన కళ అయిన పోచంపల్లి ఇక్కత్ డిజైన్‌ను ఇంకా బతికించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ దుకాణాల్లో చేనేత వస్త్రాలను తిలకించారు.

